విజయ సింధూరము
రిజిష్టర్డు
స్త్రీలహిస్టీరియా, కుసుమ
వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:- పటూరు

ఆంధ్రపత్రిక

SINGER
THE DEPENDABLE
RADIO
సింగర్ రేడియోలు

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118 Vol. 35 No. 94 MONDAY 5th JULY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పశ్చిమ పాకిస్థాన్‌లో అతి ప్రమాద పరిస్థితి

ప్రజలను మభ్యపెట్టేందుకు భారత దేశంపై విద్వేష ప్రచారం

సర్వ ప్రమాదములను ఎదుర్కొనుటకు ఇండియా సంసిద్ధత

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 3: పాకిస్థాన్ బాధలన్నిటికీ ఇండియాయే బాధ్యురాలన్న అభిప్రాయమును ఒకదానిని ప్రజలలో కలుగజేసి, తమ పరిపాలనయందు దేశములో ఆనాటి కానాడు ప్రబలిపోవుచున్న అసంతృప్తినీ, అశాంతినీ ఇండియామీద విద్వేషముగా పరిణమింప జేయుటకు పాకిస్థాన్ ప్రభుత్వము విశ్వ ప్రయత్నములు కావించు చున్నదని వర్తమానములు వచ్చుచున్నవి.

[illegible]

స్వతంత్ర మంచూరియా స్థాపనకు రష్యా సన్నాహాలు

[illegible]

హైద్రాబాదుకు ఆయుధాలు

గోవా మీదుగా పాకిస్థాన్‌నుండి రవాణా

[illegible]

సర్ వాల్టర్ మాంక్టన్

ఇంకా నైజాంకు సలహా ఇవ్వడానికి సంసిద్ధత

[illegible]

ఖమ్మంమెట్టువద్ద రైలు బండిపై రజాకార్ల దాడి

విలువగల వస్తువుల దోపిడి

[illegible]

దిగుమతి వ్యాపారానికి అధిక సౌకర్యాలు

కంట్రోల్సు సడలిస్తూ ప్రభుత్వ ప్రకటన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 3: భారత ప్రభుత్వము కొన్ని రకముల విదేశవస్తువుల దిగుమతిపై ప్రస్తుతం అమలులో ఉన్న కంట్రోల్సును తొలగించి, వాటిని దేశములోకి ఎవరుబడితే వారు యథేచ్ఛగా దిగుమతి చేసుకొనుటకు వీలుగా జనరలు లైసెన్సు ఇచ్చినది. అయితే, ఇప్పుడు జారీచేసిన జనరలు లైసెన్సు, స్టెర్లింగు ప్రాంత దేశములలోనూ, సులభసాధ్యముగా సంపాదించ వీలైన కరెన్సీగల మరికొన్ని ఇతర దేశములలోనూ ఉత్పత్తిఅయ్యే కొన్ని నిర్దిష్టవస్తువులకు మాత్రమే వర్తించును.

[illegible]

జాతీయాభిమానులపై చైనా కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు

[illegible]

యుద్ధ పరిస్థితి

[illegible]

యుగోస్లావియా - ఆల్బేనియా ఆర్థిక సంబంధాల తెగతెంపు

[illegible]

స్వాతంత్ర్యభంగమునకు, ఆర్థికపీడనమునకు భారతదేశము సహింపదు

ఆచార్య ఎన్. జి. రంగా హెచ్చరిక: గ్రాడే హామీ

[illegible]

భయమునకు కారణములేదని గ్రేడి

[illegible]

నేటి బెర్లిన్ విషమస్థితికి జర్మనీ విభజనే కారణం

సోవియట్ గవర్నర్ విమర్శ

[illegible]

స్టెర్లింగ్ నిల్వల విడుదలపై ఇండియా - బ్రిటన్ ఒడంబడిక

ముసాయిదాకు భారతప్రభుత్వామోదం

[illegible]

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విజయభేరి మ్రోగించుచు ప్రదర్శింప బడుచున్నది.

శ్రీ మురళీ పిక్చర్సువారి

భక్త శ్రీయాళ

డైరెక్టరు:- జి. ఆర్. రావు.

గగ్గయ్య, రాజారావు, సి. ఎస్. ఆర్. సుందరమ్మ, కుంపట్ల, కేసరి, కమలనాథ ప్రసాద్ మున్నగువారు.

విజయనగరం, రాజమండ్రి, బెజవాడ, ఏలూరు, గుడివాడలలో

త్వరలో

గుంటూరు, కాకినాడ, తెనాలి, విశాఖపట్టణము.

బోల్షివిక్ ఆరంభదశలో అతి రధులు, మహారధులముందు "అనా మకుడు" గా ఉండిన జోసెఫ్ స్టాలిన్



స్టాలిన్

అప్పటికీ ఇప్పటికీ ఆతడే

లెనిన్‌కు పక్కా తాళం వేసిన రోజులు



లెనిన్

లనాయిన్ పిషర్

లెనిన్ అభినందన

బోల్షివిక్ విప్లవ నాయకులు

రాజకీయజీవిత ప్రారంభదశ

ప్రథమ ప్రపంచ సంగ్రామం

హైద్రాబాదుపై ఆర్థికదిగ్బంధం

జీవితావసరవస్తువుల ధరల పెరుగుదల: షేరు ధరల తగ్గుదల

ముస్లిమేతరులు దుర్భర యాతన లనుభవిస్తున్నారని నిజాం ప్రభుత్వోద్యోగి వివరణ

[స్వకీయ విశేషకర]

విజయవాడ, జూలై 3: హైదరాబాద్‌పై ఇండియా ప్రభుత్వము ఆర్థిక దిగ్బంధము జరుపుచుండుటవలన కలిగిన ఫలితములను హైదరాబాదు ప్రభుత్వోద్యోగి యిట్లు చెప్పెను...

లింగగిరి పరగణాపై ఆర్థిక దిగ్బంధం

హైదరాబాద్ మార్కెట్ పరిస్థితి

నాగపురములో రక్షణశాఖ కార్యదర్శి

సరిహద్దున కామత్ గారి పర్యటనం

బొంబాయి పోలీసులకు రజాకార్లను సంఘర్షణ

సంస్థాన విద్యార్థి కాంగ్రెసు

హిందూ ఉద్యోగి అరెస్టు

సోవియట్ గుర్నర్ విమర్శ

(1-వ పేజీ తరువాయి)

రష్యాకు పాశ్చాత్య మిత్రమండలి ఆక్షేపణ?

ఆచార్య రంగా హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

ఐక్య కేంద్ర స్థాపన సన్నాహం

కమ్యూనిస్టుల ప్రతిపవైఖరి

దక్కన్ ఎయిర్‌వేస్ సర్వీసు రద్దు

నిజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జూలై 3: ఇండియా ప్రభుత్వము దక్కన్ ఎయిర్‌వేస్ సర్వీసు రద్దుచేయుట న్యాయము కాదని నిజాం ప్రభుత్వము ప్రకటించినది...

లండనులో డాక్టర్ సుశీలా నాయర్

లండన్, జూలై 2: గాంధీమహాత్ముని వైద్యురాలుగా పనిచేసిన డాక్టర్ సుశీలా నాయర్...

చైనాకు అమెరికా ఆర్థిక సహాయము

ఒడంబడికపై ఉభయ దేశముల సంతకాలు

నార్వే-అమెరికా ఒడంబడిక

అమ్మకము

ఆయిల్ ఎక్స్‌పెల్లరులు స్టాండర్డు పైపు రు. 9000/- సొహ్లార్ పైపు రు. 10,000/- (ఇండియన్) అన్నీ ఉప్కరణములు. వెంటనే డెలివరి. రైల్వే బుక్కింగు లభించును.
National Expeller Corporation,
Phillaur (Jullundhur)

అమ్మకము

ఆయిల్ యింజనులు, బాయిలర్లు, పంపులు, గ్రైండింగ్ మిల్లులు, బెల్టింగ్, ఎలెక్ట్రికల్ మోటారులు, ఎలెక్ట్రికల్ ఫ్యానులు, ఇంజనీరింగ్ స్టోరులు మొదలైనవి అమ్మబడును. వివరములకు: Ben Ravi & Co, Sambava Chambers, Phirozshah Mehta Road, Fort, Bombay.
"స్వదేశీ" గోల్డు కవరింగు ఆభరణములు.

కావలెను

సైన్యములో పనిచేసిన ఎక్స్ సర్వీస్‌మెన్ భారతజాతీయ సైన్యములో తిరిగి చేరుటకు వెంటనే కావలయును. ఎన్‌రోల్‌మెంటు సమయములో స్పెషల్ పేసిక్ జీతములో 30% కు సమానమగు మొత్తము డిస్ట్రిబ్యూషన్ అలవెన్సు క్రింద ఎక్స్ సర్వీస్‌మెన్‌కు యివ్వబడును. మిగత వివరములకు మీకు దగ్గరగా నుండు దినువ రిక్రూటింగు ఆఫీసుకు వ్రాయుడు.

(1) రిక్రూటింగ్ ఆఫీసరు, హోప్సన్సు కార్నర్, రెసిడెన్సీరోడ్, బెంగుళూరు.
(2) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, ఓల్డు సి.ఎం.హెచ్. బిల్డింగ్సు కోయంబత్తూరు.
(3) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, పుదుప్పేట, మదరాసు.
(4) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, క్లైవ్ లైన్సు, తిరుచ్చినాపల్లి.

ప్రకటన

నా తమ్ముడు పులవర్తి తాతారావు అను పేరుగలవాడు యితరులయొక్క దుస్సలహాలవల్ల కుటుంబ ఆస్తులను పాడుచేసి దుర్వినియోగమును చేయుచున్నాడు, వాడు మైనరు, కుటుంబ మేనేజిమెంటు నేనే చేయుచున్నాను. యితనికి యే విధమయిన కుటుంబ వ్యాపార సంబంధము లేదు గనుక యితను చేసిన, చేయబోయే ఋణములుగాని కుటుంబ ఆస్తికి నష్టము కలిగించే యే విధమయిన వ్రాతమూలకములు గాని కుటుంబ ఆస్తులను బయిండుచేయ నేరవనిన్నీ, అందుకు కుటుంబ యజమానినగు నేను సమ్మజాయిషీ చెప్ప నవసరము లేదనిన్నీ యిందు మూలముగా యెల్లరకు తెలియచేయుడ మైనది.

పులవర్తి ముత్యాలరావు,
మార్టేరు (ప. గో. జిల్లా).

టెండరు

మదరాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు

దిగువనములకు క్రిందసంతకముదారుచే సీల్డుటెండర్లు తీసుకొనబడును. (1) సున్నము, రోడు, కాలిబాటలు, ఫెన్సింగు ఏర్పాటులకు గ్రేడింగు (2) సింగిల్ 'F' కొపుకార్టర్లు ఒకబ్లాకు (3) '2G' టైపు క్వార్టర్లు ఒకబ్లాకు (4) సెటిలరుకు ఫరా (5) కృష్ణాజిల్లా, నూజివీడునద్ద డిపార్టుమెంటల్ సబ్‌స్టేషనులోని గ్రేయిరేజి. టెండర్లు 9-8-1948 సా॥ 3 గం. లోగా ఈ ఆఫీసుకు చేరవలెను.

(1) దిగువ సంతకముదారునద్దగాని (2) బెజవాడలోని, ఆంధ్రపవర్ సిస్టం, సూపరింటెండింగ్ యింజనీరుగారి ద్దగాని, (3) ఏలూరులోని ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ సబ్‌డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి ద్దగాని, రు 8-8-0 లు రు. 2/-లు చెల్లించి ప్లానులు, టెండరుసెట్లు, మొత్తముల ఒల్లు పొందవచ్చును. డిపార్టుమెంటల్ షేరములో సకాలమున పంపని టెండర్లు విచారింపబడవు.

సూపరింటెండింగ్ యింజనీరు,
వాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం,
వాల్టేరు అప్‌లాండ్సు పోస్టు,
Tel: "Dudumenger"



అందమైన డిజైనులలో 18 క్యారట్ గోల్డు గోల్డునగలు లభించును. 10 ఏళ్ళ వ్రాతమూలకపు గ్యారంటీ. మెయిలునంగు - పనికవును. ఏల ప్పులకు వ్యాపారస్థులకు వ్రాయుడు. వివరములకు.

N. KRISHNAPPAIA & Co.,
Jewellers, Kadri Road - Mangalore (S. I.)

ఇత్తేహాద్ వార్షిక సమావేశం

ఇండియా - నైజాం రాయబారులపై తీర్మానం

హైదరాబాదు, జూలై 3: మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వార్షిక మహాసభ నేడు ముగిసిన సందర్భంలో సభవారు హైదరాబాదు పరిస్థితులమీద, పాకిస్తాన్ సంస్థాపనమీద, పాలస్తీనాలో అరబ్బులకు జరుగుచున్న అన్యాయంమీద, ఇండొనీషియన్ ముస్లిముల స్వాతంత్ర్యపోరాటం మీద కొన్ని తీర్మానములను చేసిరి.

బ్రిటిషువారు అధికారం పరిత్యాగం చేసినప్పటినుండీ, ఇండియన్ యూనియన్‌తో ఇస్లాం సాంప్రదాయప్రకారం సంధిచేసుకొనవలెనని హైదరాబాదు ఆతురపడుచున్నదనీ, రక్షణ, విదేశ వ్యవహారములు, రాకపోకలు యీ మూడింటి విషయంలోనూ ఇండియాతో సహకరించుటకు నైజాం ఇష్టపడినప్పటికీ, ఇండియా మొండి పట్టుదలమూలమువలన రాజీ ప్రయత్నములన్నీ విఫలమయినవనీ మజ్లిస్ మొదటి తీర్మానములో వివరింపబడెను.

ఆర్థిక దిగ్బంధనము, సరిహద్దులలో దౌర్జన్య చర్యలను పురికొల్పుట, భారత ప్రభుత్వమంత్రులు బాధ్యతారహిత ప్రసంగములు చేయుచుండుట, భారతపత్రికలు, రేడియోలు ధారాళముగా ద్వేష ప్రచారము చేయుట—ఈ మున్నగునవన్నీ, భారత యూనియన్ సంధిచేసికొనుట కేమాత్రము ఇష్టపడుటలేదని తెల్పుచున్నవనికూడ తీర్మాన మారోపించినది.

"నైజాం చూపుచున్న ఉదారస్వభావం బలహీనతగా పరిగణింపబడినది. జరిగే ప్రతి సంఘటనకు అపార్థము కలిగించుటచే తీరని నష్టము వాటిల్లుచున్నది. యథాతథపు ఒడంబడికను మాటి మాటికీ ఉల్లంఘించుట, సంస్థాన అంతరంగిక వ్యవహారములలో జోక్యము చేసికొన ప్రయత్నించుట, వివాదాంశములను ఒక నిష్పాక్షిక మధ్యవర్తి ద్వారా పరిష్కరించుకొనుటకు ఇండియా నిరాకరించుట, పది నెలల నుండీ జరుగుచున్న సంభాషణల ధోరణి, వీనిని బట్టి చూడగా ఇండియా సంధి కేమాత్రమూ సిద్ధపడి యుండలేదని స్పష్టమగుచున్నది.

ఇండియా ఆర్థిక దిగ్బంధనము నములు చేయుచున్నది. సరిహద్దులలో దురాక్రమణను ప్రోత్సహించుచున్నది. ఈ పరిస్థితులలో ఇండియాతో నైజాం తిరిగి సంప్రదించుట కొప్పుకోరాదు.

హైదరాబాదుయొక్క సర్వతంత్ర స్వాతంత్ర్యమే మజ్లిస్ ఆదర్శము. దీనికి తిరుగులేదు. పూర్ణస్వాతంత్ర్యమును ఏమాత్రము భంగపరిచే ఒడంబడికనైనా మజ్లిస్ తిరస్కరించివేయును. తిరిగి సంప్రదింపులు ప్రారంభము కావలెనన్నచో యథాతథపు ఒడంబడికను రక్షించుటకు ఇండియా ముందుగా ఒప్పుకోవలెను. నైజాం తనసైఖరిలో ఏదైనా పెద్దమార్పు తీసుకు రాగోరినచో దక్కను ముస్లిములంతా దానిని ప్రతిఘటించెదరు.

పరిస్థితులు ఈరీతిగా విషమించుచున్నందున, హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటమునకు తగిన అన్ని సన్నాహములను మజ్లిస్ కార్యవర్గము త్వరగా పూర్తి చేయవలెను. ప్రజలు మజ్లిస్ వారిచ్చు ఆదేశములకు ఎదురు చూచుచుండ వలసినదిగా ప్రార్థన." మజ్లిస్ మొదటితీర్మాన మిట్లు రణిలో నడచినది.

రెండవ తీర్మానములో ప్రపంచ ముస్లిం రాజ్యములకెల్ల పెద్దదైయైన పాకిస్తాన్‌ను సంపాదించగలిగినందుకు జిన్నా ప్రశంసింపబడెను.

మూడవ తీర్మానములో పాలస్తీనా అరబ్బులయెడ అమెరికా వారిప్పుడు ప్రదర్శించుచున్న ప్రతికూలతనుద్దిరి ఖండింపబడినది. పాలస్తీనా విభజన, యూదురాజ్య నిర్మాణము, ప్రపంచశాంతికే భంగకారణములు కాగలవనీ, హైదరాబాద్‌లో ముస్లిం ప్రభుత్వము, దక్కన్ ముస్లిములు అరబ్బులకు యథార్థసహాయము చేయవలెననీకూడా తీర్మానింపబడెను.

ఉస్మానాబాద్ కాంగ్రెసు కార్యదర్శి ఆస్తి జప్తు

బొంబాయి, జూలై 2: ఉస్మానాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి విశ్వంభర్‌రావు పారల్కార్ ఆస్తిని నైజాం ప్రభుత్వం జప్తుచేసినట్లు ఒకవార్త తెలుపుచున్నది.

నైజాం పాతదుర్గాల పునరుద్ధరణ

బొంబాయి, జూలై 2: ఔరంగాబాద్ జిల్లాలోని వాడీ, వాసాయ్ అనే పురాతన కోటలలో నైజాంసైన్యములను నిలిపియుంచే నిమిత్తం అవి బాగు చేయబడుచున్నవనీ, చుట్టుప్రక్కల గస్తీ కాసేటందుకు అక్కడనున్న అనేకులను వేధించి చేస్తున్నట్లు సంస్థాన కాంగ్రెస్ కార్యాలయమునకు వార్తలు వచ్చుచున్నవి.

అజంతా గుహలలోని పరకోటలలో 400 మంది సైనికులు ఉంచబడినారని మరొకవార్త తెలుపుచున్నది.

(యు. ప్రె.)

పాలస్తీనాలో మళ్లీయుద్ధాన్ని ప్రారంభించుటకు అరబ్బుల నిశ్చయం

బెర్నాడోట్ ప్రతిపాదనలను యూదులు గూడా నిరాకరించినట్లు వినికిడి

లండన్, జూలై 3: పాలస్తీనా సమస్యా పరిష్కారమునకు, ఐక్యరాజ్య సమితి మధ్యవర్తి బెర్నాడోట్ సూచించిన ప్రతిపాదనలను, అరబ్బులు త్రోసిపుచ్చిరని, స్వీయ ఆయుధబల సంపత్తిపైనే ఆధారపడి పాలస్తీనాలో అరబ్బులు తిరిగి యుద్ధమును ప్రారంభింప నిశ్చయించుకొనిరని, ట్రాన్సుజోర్డాన్ రాజు అబ్దుల్లా నేడు అమ్మాన్ నగరములో వెల్లడించెను.

"మా ఆయుధబలంపైనే ఆధారపడి, మేము పాలస్తీనాలో తిరిగి యుద్ధమును ప్రారంభించనున్నాము. శాశ్వత ప్రతిభను గడించుటో, లేక పరాజితమై వీర స్వర్గ మలంకరించుటో యీ రెండింటిలో ఒకటే అరబ్బుల లక్ష్యం. మేమిప్పుడు నాడు పాలస్తీనాలో ఉన్నది యీ లక్ష్యసాధనకే," అని అబ్దుల్లారాజు, అరబ్ రాజధానీ నగరములలో తన పర్యటనానంతరం, అమ్మాన్ నగరములో ప్రసంగించుచూ వెల్లడించెను. అబ్దుల్లా బాగ్దాద్ నుంచి యీ రోజునే ట్రాన్సుజోర్డాన్ రాజధానికి వచ్చెను. పాలస్తీనాసమస్యలో అమెరికన్లు జోక్యం కల్పించుకొనుచున్నారని అరబ్బుల సర్వస్వమును వారు నాశనంచేయుటకే పూనుకున్నట్లు కన్పిస్తున్నారని అబ్దుల్లారాజు నిందించెను. అరబ్బులు ఐక్యతతోనున్నారని తుదకు విజయము అరబ్బులదేనని అబ్దుల్లా అనెను.

లోగడ అరబ్బులు సూచించిన ప్లాను చాలా సముచితంగా ఉన్నదని, మధ్యవర్తి ప్రతిపాదనలు, రాయబారములకు తగిన ప్రాతిపదికగా లేవని, అరబ్బులు కౌంట్ బెర్నాడోట్‌కు స్పష్టపరచినట్లు బెర్నాడోట్‌తో అరబ్‌లీగ్ సమావేశం ముగిసిన అనంతరం, లెబనీస్ ప్రధాని, రియాడ్ విల్ సోల్హ్ అనెను.

యూదుల నిరాకరణ

పాలస్తీనా సమస్యా పరిష్కారమునకు బెర్నాడోట్ సూచించిన ప్రతిపాదనలను యూదులుగూడా నిరాకరించినట్లు, కైరోలోని అరబ్ వర్గములవారు తెలుపుచున్నారు.

బెర్నాడోట్ ప్రతిపాదనల ప్రకారం నెగెవ్ అరబ్బులకు పోయినట్లైన యూదులకు దెబ్బతినునని అదిగాక యీ ప్రతిపాదనలు 'డెడ్' సముద్ర తీరంలోని పోటాష్ కర్మాగారముల నన్నింటిని ఇస్రాయిల్‌కు దక్కకుండా చేయుననీ, జెరూసలెం ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వపాలనక్రింద ఉండవలెనని యూదులు అభిప్రాయపడినందువల్లనే బెర్నాడోట్ ప్రతిపాదనలను త్రోసిపుచ్చినట్లు తెలియుచున్నది. అరబ్‌లీగ్ రాజకీయశాఖ తాలూకు ముస్తఫా బే అబ్దుల్ మోనిం అరబ్ సమాధానమును బెర్నాడోట్‌కు అందజేసెను. అరబ్‌లీగ్ ఏకగ్రీవంగా ఆమోదించిన యీ సమాధానము చాలా దీర్ఘమైనదని యీయన తెలిపెను. సోమవారంనాడు యూదు సమాధానం తనకు అందగలదని బెర్నాడోట్ తలచుచుండెను: పాలస్తీనాను మరియొక రూపంలో విభజించుటే బెర్నాడోట్ ప్రతిపాదనల ఉద్దేశ్యమని, ఏ రూపంలోనైనా సరే పాలస్తీనా విభజనకు అంగీకరించునది లేదని, అసలు యీ విభజన మరియు రాయబారములకు ప్రాతిపదికగా ఉండుటకుగూడా ఒప్పుకోనమని, అరబ్బులు తమ సమాధానములో బెర్నాడోట్‌కు ఖచ్చితముగా చెప్పినట్లు తెలియుచున్నది. సమితి మధ్యవర్తి పాలస్తీనా సమస్యపై కొత్త ప్రతిపాదనలను చేయగలడని తాము ఆశించుచున్నట్లు అరబ్బులు తమ సమాధానములో తెలిపిరి.

నేటిరాత్రి సమావేశములో, అరబ్ లీగ్, బెర్నాడోట్ ప్రతిపాదనలకు ఎదురు ప్రతిపాదనలు చేయగల అవకాశం లేకపోలేదని అనుకొనుచున్నారు. ఏ ప్రతిపాదనలనైనా సమగ్రముగా పరిశీలించుటకు, సమితి మధ్యవర్తి బెర్నాడోట్‌కు వ్యవధి కావలసినయెడల, యుద్ధవిరమణ గడువును మరి కొన్నిరోజులు బహుశః ఒక వారంవరకు పొడిగించుట అవశ్యమనే అభిప్రాయం నేడు స్ఫుటంగా కన్పించుచున్నది.

యుద్ధవిరమణ పొడిగింపుకు బెర్నాడోట్ యత్నం

"వచ్చే శుక్రవారం ఉదయం 8 గంటలతో పాలస్తీనాలో యుద్ధవిరమణ గడువు పరిసమాప్తంకాగల ఘడియ ఆసన్నమగుచుండుటచేత, నేను బహు తీవ్రముగా పని చేయవలసి ఉన్నది. యుద్ధ విరమణ గడువును పొడిగించవలెనని మేము అడుగవచ్చు. అయితే ఇది నేటిరాత్రి అరబ్‌లీగ్ సమాలోచనల పర్యవసానంపై ఆధారపడియుండును" అని బెర్నాడోట్ యీరోజు ఇక్కడ పత్రికా విలేఖరులతో సంభాషించుచూ వెల్లడించెను.

అరబ్ ప్రధానుల సమావేశం

ఈజిప్టు, ట్రాన్సుజోర్డాన్, లెబనాన్, ప్రధానులతో సమాలోచనలు జరుపుటకు

కాశ్మీర్ యుద్ధం

శత్రుస్థావరాలపై దాడులు

శ్రీనగర్, జులై 1: గడచిన 3 రోజులుగా స్కార్డూ లోనూ, జోజీలీ, లే, రంగముల లోనూ శత్రువులు సాగించుచున్న దాడులను మన సైన్యములు జయప్రదముగా ప్రతిఘటించినవి; గురెజ్ వద్దనూ చకోతీ రంగములోనూ జరిగిన సంఘర్షణలలో శత్రువుకు అపారమైన జననష్టం సంభవించినది. అని ఏ.పి.ఐ. ప్రత్యేక విలేఖరి శ్రీనగర్ నుండి వ్రాయుచున్నాడు.

కాశ్మీర్ లోయలో చకోతీ ప్రాంతమునందు ప్రయాణమై పోవుచున్న ఒక శత్రువాహన శ్రేణిపై మన విమానములు అగ్నివర్షం కురిపించినవి; దాడిజరిగిన తరువాత 3 టన్నుల లారీలు, జీప్ కార్లు అనేకం తగలబడుతూ కనిపించినవి.

పీర్‌కంఠపర్వతము మనకైవసమైన తరువాత అక్కడినుండి వెనుదిరిగి పారిపోతున్న శత్రుశేషమును మన సైనికులు చాలా దూరము వెన్నంటితరిమికొట్టిరి. ఈ వేటలో 8 మందిచుంచగులు అనేక కంచరదాడిదలు హతమైనట్లు తెలియుచున్నది. జూన్ 28 వ తేదీరాత్రి శత్రుసైన్యములు స్కర్దులో ఉన్న మన స్థావరములపై తీవ్రముగా శతఘ్ని కాల్పులు జరిపినవి. మన సైన్యములు శత్రుదాడిని జయప్రదంగా ఎదుర్కొన్నవి. ఇక్కడఉన్న మన దండుపట్టుకు విమానములు సప్లైలను తీసుకొనివెళ్లి జాగ్రత్తగా పడవేసినవి. 3 రోజుల క్రితం భారతీయ సైన్యములు ఇక్కడ గురెజ్‌ను చేజిక్కించుకున్నప్పుడు, శత్రువుకు అపారమైన జననష్టం సంభవించిందని తెలియుచున్నది. ఇంతవరకు దుండగుల శవములు 260 దాకా కనిపించినవట; వీటిలో 48 ఇంకా పాతిపెట్టబడలేదు. మన సైన్యములకు కనుచూపు మేరలో రోజూ ఏవో కొత్త గోరీలు కనపడుతూనే ఉన్నవి. శత్రువులు పారిపోతూ చాలా ఆయుధసామగ్రి వదలిపెట్టి పోయినారు; అనేక మధ్యరకం మరతుపాకులు, మరతుపాకిగుళ్లు, 3 పిస్తోళ్లు, మందుగుండు సామాను, విమాన విధ్వంసక తుపాకులలో ఉపయోగించే మందు, 3 పటాలములకు సరిపడు సంకేత సందేశహార పరికరములూ మన సేనల కైవసమైనవి.

జోజీలారంగంలో మన శతఘ్నులు శత్రువుల మరతుపాకులను ధ్వంసంచేసినవి. ఈ రంగంలో శత్రువు అనుదినము అదనపు బలములను చేకూర్చుకొనుచున్నాడు.

లడఖ్‌లోయలో, లేకు ఈశాన్యంగా 50 మైళ్ల దూరంలోఉన్న ఖాల్త్సే వంతెనను శత్రువులు పడగొట్టుటకు ప్రయత్నించగా మన సైన్యములు వారిని ఎదుర్కొని తరిమివేసినవి. నూబ్రాలోయలో బియూగంగ్గోవద్దకూడా శత్రువుతో సంఘర్షణ జరిగెను.

కౌంట్ బెర్నాడోట్ ఈ రోజు ఉదయం కైరోకు వచ్చెను. అరబ్‌లీగ్ ఇన్నర్ కౌన్సిల్‌తోనూ, ఈజిప్టు ప్రధానితోనూ, బెర్నాడోట్ చాలాసేపు సంభాషించెను.

అరబ్బుల యుద్ధ సన్నాహాలు

సమితి మధ్యవర్తి బెర్నాడోట్‌తో, అరబ్ సంప్రదింపులు సాగుచున్నప్పటికీ, వచ్చేవారం గడువు పూర్తికాగానే యుద్ధమును ప్రారంభించుటకు అరబ్ నాయకులు సన్నాహములు చేయుచునే ఉన్నారు. పాలస్తీనాలో అరబ్‌సేనల సర్వసేనాని, ఇరాక్ యుద్ధ కార్యాలయ ప్రధానోద్యోగి అయిన జనరల్ నూర్ ఎల్ డిన్ మహమ్మద్ యీ రోజు కైరోకు వచ్చి, పాలస్తీనాలో మిలిటరీ పరిస్థితిని గురించి అరబ్‌లీగ్‌కు సమగ్రముగ వివరపర్చెను.

కొత్త సైనిక వ్యూహములకు సంబంధించిన ఉత్తర్వులు నిన్న సిరియన్ సేనానులకు అందజేయబడినవని, యుద్ధ విరమణ గడువు ముగియగానే, యీ వ్యూహములను వీరు అమలు జరిపెదరని తెలియుచున్నది. డమాస్కస్‌లోని "విమోచన సేన"తాలూకు వారందరూ వెంటనే పనిలోచేరవలెనని ఆదేశించుచూ, వారికెలవురద్దుచేయబడెను.

ఒలింపిక్ హాకీజట్టు విజయం

మదరాసు జట్టును సులభముగా ఓడించెను

చెన్నపురి, జూలై 4: భారతీయ ఒలింపిక్ హాకీజట్టు నిన్న సాయంత్రం చెన్నపట్నంలో రెండవపోటీ ఆడి అఖిల మదరాసు జట్టును అతి సులభముగా 7-1 గోలులతో చిపాకు యం. సి. సి. ఆటస్థలమునందు ఓడించెను. ప్రేక్షకులు ఆవరణలో స్థలమున్నంతవరకు నిండియుండిరి. ఒలింపిక్ జట్టు డిఫెన్సు చాలా బలీయముగా నుండెను. ముఖ్యంగా త్రిలోచన్‌సింగ్, అక్తార్ హుసేన్‌గార్లు ఎదిరిజట్టు ఆటకాండ్రు బంతిని కొట్టుకొనివచ్చిన ప్రతిపర్యాయము అద్భుతముగా ప్రతిఘటిస్తూ తమ పక్షమును రక్షించిరి. గోల్‌కీపర్ భాస్కరన్ (మైసూరు) కూడా కొన్ని కష్టమైన బంతులను ఆపి గోలును కాపాడిరి.

ఫార్వర్డులలో బాబు, లతిఫ్, కిషన్ లాలు ప్రశంసాపాత్రముగా ఆడి తమ జట్టు విజయానికి మిక్కిలి తోడ్పడిరి. మొదటి అరగంటలో బాబు లతిఫ్, చెరి ఒక గోలు గావించిరి.

రెండవ అరగంటలో లతీఫ్, బాబు, గ్లాకెన్ తలిమ్కా 5 గోలులు గావించి తమ జట్టుకు అద్భుత విజయము చేకూర్చిరి. భారతీయులు ఒలింపిక్ జట్టు గౌరవుల ఆట వెనుక ధ్యాన్‌చందు నాయకత్వమున ప్రపంచబిరుదమును గెలిచిన జట్టు ఆటగాండ్ర వలె విశేష ఆకర్షణీయముగా లేకపోయినను భారతీయ ఆటకాండ్రు మంచి సామర్థ్యమును ప్రదర్శించిరి. మదరాసుజట్టు మొదటి అరగంట కొంతవరకు శక్తివంతంగా భారతీయులకు పోటీ నొసగిరి కాని తరువాత అలసిపోయినమీదట వారిని ప్రతిఘటించ లేకపోయిరి. మదరాసుజట్టు తరపున పుట్టన్ ఒక గోలునుమాత్రం వేయగల్గెను.

కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీసభ

చెన్నపురి, జులై 2: మదరాసు కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ కార్యవర్గ సభ జులై 12 తే జరుగును.

శ్రీయుతులు బి. గోపాల రెడ్డి, కళా వెంకట్రావు, కే. చంద్రమౌళి, మాధవ మీనన్, హాజీ అబ్దుల్ సతార్ ఇసాక్ సేట్ గార్లు ప్రజాపరిషత్తు సభ్యత్వానికి రాజీనామానొసగిన కారణమున ఏర్పడ్డ ఖాళీస్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించువిషయమై ఆలోచన జరుగును.

కాంగ్రెస్ శాసనసభ్యులపార్టీ రాబోవుసభ యేనాడు జరుపవలెనన్న సంగతి కూడా ఆనాడు కార్యవర్గంవారు నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

బంగనపల్లి నవాబు మృతి

చెన్నపురి, జూలై 2: బంగనపల్లి నవాబు నిన్నటిరోజున చనిపోయినట్లు మదరాసు ప్రభుత్వమునకు సమాచారం అందినది. మదరాసు ప్రభుత్వంవారు నవాబుగారి కుటుంబమునకు తమ సానుభూతి సందేశమును పంపినారు.

రేషనుకేసుల విచారణకు ప్రత్యేక మేజస్ట్రేటు

మదరాసు, జూలై 3: రేషనింగ్ నిబంధనల అతిక్రమణ కేసులను తొందరగా విచారణచేసి తీర్పులు చెప్పేందుకుగాను శ్రీ యం. కే. నారాయణస్వామి అయ్యర్ గౌరవరాజధాని మేజిస్ట్రేటు ప్రత్యేకంగా జూలై 2వ తేదీనుండి జార్జిటవును పోలీసు కోర్టులో నియమింపబడినారు.

ఉద్యోగుల నియామకం

మదరాసు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో శ్రీ ఎం.మల్లిఖార్జునరావుగారు ఆయుర్వేద తెలుగు సెక్షన్ ప్రొఫెసర్‌గాను, ఎం.వి. వెంకటరాఘవన్‌గారు ఆయుర్వేద తమిళ సెక్షన్ ప్రొఫెసరుగాను, సి. ఎం. కుప్పుస్వామిగారు సిద్ధ సెక్షన్ ప్రొఫెసరుగాను నియమింపబడిరి.

మద్రాసు రేడియో

మంగళవారం, జూలై 6

మదరాసు 2.

7 స్వాగతం. 7-10 తె. వార్తలు. 7-30 వై. తాతయ్య, క్లారియొనెట్. 8 ఇ. వార్తలు. 8-30 ఎన్. వైద్య. 1 మహిళాసుందరి—మాటలు నేర్చిన చిలుక. అతిథోరణి ఉపాధ్యాయునిభార్య స్వానుభవం. 1-30 ఇ. వార్తలు. 2-5 తె. వార్తలు. 2-15 హైస్కూలు బాలురకు తెలుగు. 4 ప్రాథమిక బాలురకు తెలుగు. 5-30 ఎ. ఎస్. చెంగల్వరాయన్ పిడలు. 6 ఇ. వార్తలు. 6-30 గ్రామస్థులకు, ఆకాశ శక్తి ప్రయోజనాలు. సుభాషిణి పాట. 7-15 తె. వార్తలు. 7-30 విద్యున్శక్తి వినియోగం—డా॥ ఎల్. రావుగారి ప్రసంగం. 7-45 కుంభకోణం రాజమాణిక్యం పిళ్లై ఫిడలు. ఇతరవేళలందు ఫిల్ముల రికార్డులు.

గోవాడలో అగ్నిప్రమాదం

నిడుబ్రోలు, జూన్ 30: ఇక్కడకు సమీపమున ఉన్న గోవాడ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 2 గృహములు, 2 గడ్డివాములు, ఒక పశువులకొట్టము దహనమైపోయినవి. ఒక బియ్యం మిల్లు కొంతభాగముకూడ దహనమైపోయెను. నష్టము సుమారు 40 వేలుండునని అంచనా వెయ్యబడినది.

సంగుపాలెం కోడూరులో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 40 ఇండ్లు, 4 గడ్డివాములుదహనమైపోయినవి.నష్టముసుమారు 30 వేలుండునని తెలియుచున్నది. స్వ.వి.

జుమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు
మద్రాసు 1 (ఫోన్ నెం॥ 9139.)
బ్రాంచీలు:-బొంబాయి 4, కలకత్తా, ఢిల్లీ, బెజవాడ విజయనగరం.

3R
సిరా
ఫౌంటెన్‌పెన్
బాటిల్
బిళ్ల
రబ్బరు స్టాంపు
& పౌడరు

PEN MAN INK CO.,
68, Harrison Road, CALCUTTA.



When you can have
6 Valves 2 Bands Universal
Radio at mere......)
Rs. 199/-
F. O. R. YOUR
RAILWAY STATION
ARATONE
RADIO
THE PODAR TRADING CO. LTD.
PODAR CHAMBERS
PARSEE BAZAR STREET
FORT, BOMBAY.

ప్రత్యేక బేరములు
(23-6-48 నుండి కొద్దిరోజులవరకు)
సెంట్రల్ డిపార్టుమెంటులో
చీరలు:

బెనారెస్	25-50%	తగ్గింపు
బెంగుళూరు	25%	,,
బెంగాల్	రు. 25-8-0	ఒక్కొటి
కంచీవరం	25%	తగ్గింపు
తంగాల్	25%	,,

నేటినుండి
50 డిజైనులు సిల్కు సూటింగులు, నాలు అండ్ సిల్కు డ్రెస్ పరికరములు 25% తగ్గింపు.
KEWALRAMS
THE WHITE SHOP,
9-13 RATTAN BAZAAR, MADRAS.

చిత్రకోట ఉబ్బసము మందు
(రిజిస్టర్డు)
ఒక్కమోతాదు 21-7-48 తేది పౌర్ణమినాడు తీసుకొంటే వుబ్బసం నయమగును. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను
Shubh Chintak Karyalaya,
Chitrakot, Dist. Banda U. P.

ప్యారీ వారి మిఠాయిలలోని అన్ని రకములు మంచి రుచిగలవి. నిపుడు మరల సమృద్ధిగా దొరకుచున్నవి.



అధిక తీపిగలవి
టాఫీలు-కేరమెల్స్ పిప్పరమెంట్లు బటర్ స్కాచ్ రాయల్ స్వీట్లు మొదలగునవి
శ్రేష్ఠమగు పంచదారతో చేయబడినవి. కమ్మని రుచులు
Parry's ప్యారీస్
ప్యారీ & కం॥ లి॥ మద్రాసు.
శ్రేష్ఠమగు మిఠాయిలను తయారు చేయువారు.

"Bentex"
BENTEX BOMBAY

తిరుచానూరులో కలరా

4 గురి మరణం

తిరుపతి, జూలై 2: ఇక్కడకు సమీపంలోనున్న తిరుచానూరు గ్రామంలో కలరా ప్రారంభమై యిప్పటికి 4 గురు మరణించిరి. వ్యాధి ఉధృతం యింకను తగ్గలేదు.

దేవస్థానస్టోర్సులో దొంగతనం

తిరుపతి – దేవస్థానస్టోర్సులోని ఒక అటెండరు మొన్న స్టోర్సుడబ్బు దాదాపు రు 1500 లను సంగ్రహించి మదరాసునకు పారిపోగా మదరాసు పోలీసులు అతనిని అరెస్టుచేసిరి. దొంగిలించిన సొమ్ములో కొంతమాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకొనిరి. (స్వ. వి)

విద్యాలయాలలో మతబోధ

తిరుపతి దేవస్థానం కమిటీ తీర్మానం

తిరుపతి, జూన్ 23: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు నిన్న సర్ గోపతి నారాయణస్వామి శెట్టిగారి అధ్యక్షతను సమావేశమై దేవస్థానమునకు చెందిన కళాశాలలలో హిందూమతమును గూర్చి పాఠములు చెప్పుట చాల అవుసరమనియు, గనుక చెన్నపట్నంలోని వివేకానందా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. శర్మగారి సలహా ప్రకారం యీ తరగతులు పాఠశాలలలో ఏర్పరుచుటకు చర్య తీసుకోవలయునని కమీషనర్ గారిని కోరుచు ఒక తీర్మానం చేసిరి.

అధిక ఆహారోత్పత్తి విధానము క్రింద దేవస్థానం వారివద్ద భూములు తీసుకొని, సాగుచేయని వారిపై చర్య తీసుకొనవచ్చునని రెవిన్యూ బోర్డువారు కమిటీవారికి సలహా ఇచ్చియున్నారు. ఆ సలహా ప్రకారం చర్య తీసుకొనవలెనని కమీషనర్ గారికి కమిటీవారు వుత్తర్వు ఇచ్చిరి.

దేవస్థానం అకౌంట్సు ఆఫీసర్ దేవస్థానం పేష్కార్ గారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయుగా ఆ విషయమై విచారించి తగు చర్యలు తీసుకొని తమకు తెలుపవలెనని ప్రభుత్వము వుత్తర్వులు పంపెను. ఇందుకు ఒక వుపసంఘమును నియమించడమైనది. స్వ. వి.

శ్రీ గోపాలరెడ్డిగారి తిరుపతియాత్ర

తిరుపతి, జూలై 1: ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడిక్కడికి వచ్చిరి. పొద్దున శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొని, సాయంత్రం కాళహస్తి మీదుగా చెన్నపట్నం బయలుదేరిరి. (స్వ. వి.)

తిరుత్తనిలో పీపా మంచినీరు అర్ధరూపాయి

నగరి, జూలై 2: తిరుత్తని, పుత్తూరులలో పీపా మంచినీరు అర్ధరూపాయి వంతున అమ్ముచున్నారు. ఈపట్టణములలో నీటికరువు రోజు రోజునకు పెరిగిపోవుచున్నది. మధ్యతరగతివారు, బీదలు త్రాగుటకు నీరు దొరకక చాల యిబ్బంది పడుచున్నారు. స్వ. వి.

యండ్లూరి అచ్చమ్మ హత్యా కేసు

ముద్దాయిలు సెషన్సుకు పంపబడిరి

నిడుబ్రోలు, జూలై 1: బాపట్ల సబ్ మాజిస్ట్రేటు అబ్దుల్ అజీమ్ మొహిద్దీన్ సాహెబుగారు జనవరి 12న యండ్లూరి అచ్చమ్మను హత్యచేసినారని ముండ్రు సంగీతరావు, గుమ్మడికొండ పెదఅంకాయ, యాతాటి రాజారావు, గోళ్లమూడి యల్లమంద, ముండ్రు గేబ్రియల్, ముండ్రుముత్తయ్య అను హరిజనులపై పెట్టబడిన కేసును విచారించి ఐ. పి. సి. 302 సెక్షన్ క్రింద ముద్దాయిలను సెషన్సు విచారణకు పంపిరి. పైముద్దాయిలు జనవరి 12 రాత్రి యండ్లూరి అచ్చమ్మయింటిలో ప్రవేశించి, ఆమెను హత్యచేసి, ఆమె దగ్గరున్న నగలను దొంగిలించికొని పోయిరని ప్రాసిక్యూషన్ వాదము. ముద్దాయిలలో ముండ్రు సంగీతరావు, యాతాటి రాజారావు, ముండ్రు ముత్తయ్యలు జామీనుమీద విడుదల చేయబడిరి. మిగిలినముగ్గురు రిమాండులో నుంచబడిరి. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషన్ తరఫున, వల్లూరు వెంకట్రామయ్యగారు ముద్దాయిల పక్షమున వాదించిరి. స్వ. వి.

మదనపల్లిలో క్షయరోగ నివారణ ప్రచారం

జూలై ఆఖరువారంలో ప్రారంభం

మదనపల్లి, జూన్ 30: ప్రపంచఆరోగ్య సంఘం వారు మదనపల్లిలో జూలై ఆఖరువారంలో క్షయరోగ పరిశీలన, క్షయరోగవ్యాధి నివారణ ప్రచారం ప్రారంభించెదరని తెలియుచున్నది. ఆ ప్రారంభోత్సవమునకు కేంద్రప్రభుత్వ ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ హాజరు కాగలదనిభావ తెలియుచున్నది.

గుంటూరులో గవర్నరు దంపతులు

అమరావతీ సందర్శనం

గుంటూరు, జూలై 2: మదరాసు గవర్నరు దంపతులు సపరివారంగా నిన్న ఉదయం యిక్కడకు 6 మైళ్లదూరములోనున్న లామ్ ఫారంనకు వెళ్లిరి. అక్కడ లామ్ వ్యవసాయ కేంద్రఉద్యోగులు, నరసింహాచారియర్, టి. శేషాచాలం నాయుడుగార్లు గవర్నరుదంపతులకు స్వాగతమిచ్చిరి. గవర్నరుగారు ఒంగోలు ఎద్దులనుగురించి కొన్ని ప్రశ్నలడిగి తెలుసుకొనిరి. నరసింహాచారియర్, శేషాచలం నాయుడుగార్లు గవర్నరుగారికి కేంద్రములో జరుగుచున్న పనినిగురించి తెలియజేసిరి. ఈ కేంద్రమునుగురించి దాదాపు 80 వేల రూపాయలను ప్రభుత్వము ఖర్చుపెట్టినదనీ, కాని 10 వేల రూపాయల ఆదాయముమాత్రమే వచ్చినదనీ గవర్నరుగారికి తెలియజేయబడెను. గవర్నరుగారు గుంటూరుజిల్లాలో వర్జీనియా పొగాకు పండువిషయమై తెలుసుకొనిరి. తర్వాత గవర్నరుదంపతులు సపరివారంగా గుంటూరునకు 21 మైళ్ళ దూరంలోనున్న అమరావతికి వెళ్ళి బౌద్ధయుగమునాటి శిల్పకళాసంపదను చూచిరి. గుంటూరు నుండి అమరావతికి గవర్నరుగారితో వెళ్ళిన హిందూకళాశాలాధ్యాపకులు డా॥ మారేమండ రామారావుగారు గవర్నరు దంపతులకు బౌద్ధయుగమునాటి శిల్పకళావైశిష్ట్యమును గురించి విపులంగా తెలియజేసిరి. అక్కడనుండి గవర్నరుదంపతులు సపరివారంగా తిరిగి గుంటూరునకువచ్చిరి. కొంతసేపు విశ్రాంతితీసుకొన్న తర్వాత గవర్నరుగారు జిల్లాకలెక్టరుగారితో మాజీ ఉద్యోగుల సహకార మోటారురవాణా సంఘమునకు వెళ్ళిరి. అక్కడ కె. పున్నయ్య, డైరెక్టరువారికి స్వాగతమిచ్చిరి. వ్యాపార దృష్టితో ఈసంస్థను నడుపవలసిందని గవర్నరుగారు డైరెక్టర్లకు సలహానిచ్చిరి.

అమరావతినుండి వచ్చిన తర్వాత గవర్నరుసతీమణి సపరివారంగా ఘోషాఆస్పత్రిని దర్శించుటకు వెళ్ళెను. అక్కడ లేడీ డాక్టరు చాకో, ల్యూక్ గార్లు గవర్నరుసతీమణికి స్వాగతమిచ్చిరి. అక్కడనుండి లేడి నైమునిసిపల్ మాతాశిశు వైద్యశాలను దర్శించుటకు వెళ్లెను. లేడీ డాక్టరు వి. వి. శ్రీనివాసరావుగారు గవర్నరు సతీమణికి స్వాగతమిచ్చెను. గవర్నరుసతీమణి బీదస్త్రీలకు చీరలను, పిల్లలకు చొక్కాలను పంచిపెట్టెను. తర్వాత గవర్నరుసతీమణి స్థానికప్రభుత్వ ఆస్పత్రిని దర్శించెను. నర్సులనుసతిసౌకర్యములు తగినంతలేవనీ, వాటివిషయమై తగు శ్రద్ధతీసుకొనవలసిందనీ లేడీనై ఆస్పత్రి అధికారులతో చెప్పెను. అక్కడనుండి కలెక్టరు బంగళాకువెళ్ళెను. అక్కడ జిల్లా యోగక్షేమనిధి సంఘసభ్యులు లేడీనైకి స్వాగతమిచ్చిరి. సంఘఅధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణయ్యచౌదరిగారు జిల్లా సంఘముచేసినపనిని సంగ్రహముగా చెప్పిరి. గవర్నరుసతీమణి సంఘముచేయుచున్నకృషిని అభినందించుచు నిధికినిరాళములను సేకరించుటకు కొన్నిమార్గములను సూచించెను. సంఘము తగు శ్రద్ధతీసుకొని పనిచేయకపోయినచో ఈ కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించబడదని లేడీనై చెప్పెను. తాను రాష్ట్రమునువదలి త్వరలో వెళ్లనున్నాననీ, స్థానికసంఘముల వారే యీ కార్యక్రమమును కొనసాగించవలసింద కూడా లేడీ నై చెప్పెను. (స్వ. వి.)

జాన శంకరయ్యగారి వితరణ

మోరి, జూన్ 26: అంతర్వేదిపాలెం ఫిర్కా డెవలప్మెంటు ట్రస్టువారి ఆధ్వర్యమున నిర్మింపబడుచున్న మలికిపురం హైస్కూలుకి యీ గ్రామనివాసులైన శ్రీ జాన శంకరయ్యగారు రు 5000/-లు విరాళముగా నిచ్చిరి ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు ముప్పర్తి వెంకటరత్నం, గుద్రరాజు రాములింగరాజుగార్లు నేడు ఈవిరాళం తీసికొని వెళ్ళిరి. ఈ హైస్కూలు జూలై ఒకటవతేదీని ప్రారంభమగును.

ముద్దాల రామకృష్ణమ్మగారి వితరణ

వీరవాసరం, జూన్ 30: ఈ వూరివాస్తవ్యులు శ్రీ ముద్దాల రామకృష్ణమ్మగారు స్థానిక హైస్కూలు భవనమునకు ఇరవై వేల రూపాయలు విరాళమిచ్చిరి. (ఒ. వి.)

శ్రీ విద్యారణ్య విజ్ఞానసమితి కార్యవర్గ సమావేశం

హాస్పేట, జూన్ 27: శ్రీ విద్యారణ్య విజ్ఞానసమితి కార్యవర్గసభ్యులు మొన్న సమావేశమై హంపికి వచ్చు యాత్రికుల ఉపయోగార్థం వంటపాత్రలను సేకరించుటకును, హంపిలో ఒక ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుటకును, రథోత్సవంరోజున బీదలకు అన్నదానము చేయుటకును తీర్మానించిరి. (స్వ. వి.)

రజాకార్ల దుండగములకు ఏలూరు ముస్లిములు నిరసన

బహిరంగసభలో నిజాం ప్రభుత్వధోరణి విమర్శ

ఏలూరు, జూను 28: ప్రస్తుత హైదరాబాదు పరిస్థితుల సింహావలోకనకై, ఆంధ్ర యూనియన్ అండ్ ప్రోగ్రెసువ్ కమిటీవారి ఆధ్వర్యమున, ఏలూరు ముస్లిముల బహిరంగసభయొకటి నిన్న సాయంకాలం పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టరు శ్రీ బి. మాధవరావునాయుడుగారి అధ్యక్షతను జరిగెను. సభావేశమునకు సుమారు మూడువేలమంది ముస్లిములు హాజరయిరి. ఎం. ఎం. ఆదోనీగారు ఉపన్యసించుచు, ఏలూరులో హిందువులు ముస్లిములు అనాదిగా పరస్పర సుహృద్భావముతో నివసించుచున్నారనీ, ప్రస్తుతం హైదరాబాదు రాయబారాలు విఫలమైనందున ముస్లిములు తమ భవిష్యత్ కార్యక్రమము నిర్ణయించుకోవలసి ఉందనీ అనిరి. ఒక ఏలూరులోనేకాక యీ పవిత్ర ప్రదేశంలోని ముస్లిములు ఇండియన్ యూనియన్‌పట్ల తమ భక్తివిశ్వాసములను యిదివరకే అనేకమార్లు వెల్లడించియున్నారు. దేశభక్తి ఇస్లాము మతధర్మములలో ఒకటిగా యున్నది. అట్టి సమయంలో, హైదరాబాదు ముస్లిము నాయకులు భారత యూనియన్ ముస్లిముల విషయమై మోపుచున్న నిందలు అక్రమమైనవి. యూనియన్‌లో ముస్లిములు పంచమాంగదళంగా పనిచేస్తారని వారు తలుస్తుంటే అది వట్టిభ్రమ. ఆంధ్ర ముస్లిములు తమ దేశరక్షణకోసం ఆత్మార్పణం చేయడానికి సిద్ధంగానున్నారు. ప్రస్తుత 'నిజామిజమ్' ఇస్లాము మతమునకు పూర్తిగా వ్యతిరేకముగా యున్నది. ఇస్లాము మతమునకు ప్రజాస్వామికమే మూలసూత్రమని ఎల్లరెరిగినదే. కనుక ఆంధ్రముస్లిములందరూ ప్రభుత్వం ముందు తీసికొనబోవు చర్యలలో పూర్తిగా సహకరింపవలెనని కోరుచున్నాను.

తర్వాత అధ్యక్షులు, హైదరాబాదుకు మిక్కిలి సమీపంలో ఉండికూడా, ప. గోదావరి జిల్లాలో హిందువులు, ముస్లిములు పరస్పర సుహృద్భావములతో నివసించుచుండుట మిగుల ముదావహమనిరి.

అనంతరం సభవారు, భారత యూనియన్ యెడల తమ సంపూర్ణ భక్తివిశ్వాసముల ప్రకటించుచు ఒక తీర్మానమున్నూ హైదరాబాదు నాయకులు చేయుచున్న ఉపన్యాసముల యెడల, రజాకార్లు చేయుచున్న దుండగముల యెడల తమ తీవ్ర నిరసన తెలుపుచు మరొక తీర్మానము ఏకగ్రీవముగా చేసిరి. తర్వాత, ప్రస్తుతం ఈ ముస్లిం నియోజకవర్గము తరఫున మద్రాసు ఎసెంబ్లీకి ఎన్నుకోబడిన ప్రతినిధి చాలాకాలముగా అంతర్హితుడుగా ఉన్నందునను, దేశనాశకరమైన లీగ్ పంథానే అనుసరిస్తున్నందునను, ఆతడు వెంటనే తన సభ్యత్వానికి రాజీనామా యివ్వవలసిందని తీర్మానించిరి. పిమ్మట చాలమంది ముస్లింలు కాంగ్రెసు సభ్యులుగా జేరిరి.

ఆతర్వాత శాంతి సంఘము నొకదానిని స్థాపించేనిమిత్తం అచటనే మరొక సభ జరిగెను. మాగంటి బాపినీడు గారధ్యక్షత వహించిరి. వారు యూనియన్ ముస్లిములందరూ, దేశమంతటా ఈ విధంగానే బహిరంగసభలు జేయవలెనని గూఢ చారులు ఎవరైనా వస్తే వారిని వెంటనే పోలీసువారికి పట్టివ్వవలెనని ఉద్బోధించిరి. స్వ. వి.

తెనాలితాలూకా గ్రామకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

తెనాలి, జూన్ 30: ఈ తాలూకా గ్రామ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల సమావేశం శ్రీ జాస్తి బసవపున్నయ్యగారి అధ్యక్షతను గత వారంలో యిక్కడ జరిగెను. కమ్యూనిస్టుల విద్రోహచర్యలను ఖండించుచు ఒక తీర్మానం చేసిరి. ఈ తాలూకాలో టి. ఎస్. ఓ. ద్వారా పంపిణీ అయిన కూపన్లకు మాత్రమే వ్యవసాయశాఖవారు ఎరువులను సప్లయిచేయవలెను. ఇతర ప్రదేశములనుండి వచ్చిన కూపనకు సప్లయి చేయరాదు. అని తీర్మానించిరి.

విజయవాడ తాలూకా కాంగ్రెసు సమావేశం

విజయవాడ, జూన్ 28: ఈ తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ సుంకర సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగెను. గాంధీజీ స్మారకనిధికి తాలూకా కాంగ్రెసు సభ్యులు వారివారి గ్రామములలో తిరిగి విరివిగా విరాళములు సేకరించవలెను. కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగకరంగా ప్రవర్తించుచున్న 'ప్రోగ్రెసివ్ కాంగ్రెసు వర్కర్సు' సంఘముపై తగు చర్య తీసుకొనవలసిందని జిల్లా కాంగ్రెసునకు సిఫార్సుచేయడమైనది అని తీర్మానించిరి. కమ్యూనిస్టు పార్టీ చర్యల నరికట్టుటకు వివిధ గ్రామాలలో కాంగ్రెసు ప్రచారము చేయుటకు నిర్ణయించిరి.

విశాఖ బై ఎలెక్షను

రెవిన్యూ మంత్రి కళా వెంకట్రావుగారు ఇటుల వ్రాయుచున్నారు:

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి సర్దార్ శ్రీ గౌతు లచ్చన్నగారు విశాఖపట్నం తూర్పు గోదావరిజిల్లాల కార్మిక నియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగ నిలుపబడియున్నారు. లచ్చన్నగారు తన పిన్న నాటినుండి భారత దేశ స్వాతంత్ర్యసంపాదన వుద్యమములలో పాల్గొని ప్రశంసనీయమగు సేవచేసిరి. అంతేకాక కీర్తిశేషులైన పుల్లెల శ్యామసుందరరావుగారితో కలిసి రైతువుద్యమమును ఉత్తరవిశాఖజిల్లాలో నిర్మించి ప్రముఖనీకము నకు తోడ్పడిరి. ఇటువంటి వారిని కార్మికనియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగ నిర్ణయించుట చాల సముచితమైన విషయం.

భారతదేశ రాజకీయములలో ప్రజాయిలే సంస్థ కాంగ్రెస్‌ను మించినదిలేదు. శ్రీ లచ్చన్నగారిని ఒక కమ్యూనిస్టు, ఒక సోషలిస్టు అభ్యర్థి ఎదిరించుచున్నారు. కార్మిక కర్షకోద్యమమునకు కాంగ్రెస్ చేసినసేవనుగుర్తించినచో ఇతర రాజకీయ కక్షులకు ఈ విషయంలో స్థానములేదు, కావున కార్మిక నియోజకవర్గములోని వోటర్లందరు తమ వోట్లను శ్రీ సర్దార్ లచ్చన్నగారికి ఇచ్చి కాంగ్రెస్ యొక్క అఖండ విజయమునకు తోడ్పడవలసిందని కోరుచున్నాను."

ప్రొద్దుటూరు బాలికా పాఠశాల ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు, జూన్ 29: స్థానిక ప్రభుత్వ బాలికా మాధ్యమికపాఠశాల ప్రారంభోత్సవం బళ్లారి పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెసు శ్రీమతి ఏ. కోటమ్మగారు నిన్న జరిపిరి. ఈ పాఠశాలకు ప్రత్యేకంగా ఒక భవనమును నిర్మించుటకు పూనుకొనవలసిందనియు, మధ్యాహ్న కాలములో బీద బాలికలకు భోజనసౌకర్యమును ఉచితంగా ఏర్పాటుచేయించవలెనియు కోటమ్మగారు చెప్పిరి. శ్రీ నాగరాజు శర్మగారు ప్రసంగించుచు, యిటువంటి విద్యాసంస్థలు నిర్విఘ్నంగా కొనసాగుటకు ప్రజాసహకారమవసరమని చెప్పిరి. ప్రధానోపాధ్యాయిని నారాయణమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసెను. (స్వ. వి.)

ఏలూరు గాంధీజాతీయ విద్యాలయమున మార్పులు

ఏలూరు, జూన్ 26. స్థానిక గాంధీ జాతీయ విద్యాలయంలో ప్రస్తుతమున్న ప్రాథమిక విద్యాపాఠశాలను ఎత్తివేసి, అస్థానే రూరల్ కాలేజీ నొకదానిని, ప్రాతిపదిక విద్యాసంస్థ నొకదానిని నిర్వహించేందుకు విద్యాలయ నిర్వాహకులు నేడు సమావేశమై నిర్ణయించిరి. ఈ సందర్భంలో ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపి, తగు ఏర్పాట్లు చేయుటకు విద్యాలయ ఉపాధ్యక్షుడు, కొమ్మారెడ్డి సూర్యనారాయణగారికి అధికారం ఇచ్చిరి.

ముడిపల్లి గ్రామంలో ప్రాతిపదిక విద్యాపాఠశాల

నగరి జూన్ 28: ఈ ఫిర్కా ముడిపల్లి గ్రామంలో నిన్న శ్రీ ఆర్. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఏ.)గారు బేసిక్ పాఠశాల ప్రారంభోత్సవం జరిపినారు. జిల్లా విద్యాశాఖాధికారి, రంగయ్య నాయుడుగారు, ఫిర్కా అభివృద్ధి శాఖోద్యోగి పి. ఆర్. కుమారస్వామి పిళ్లెగారు యితర ప్రముఖులు ఉత్సవంలో పాల్గొనిరి. ఈ పాఠశాలకు సంవత్సరమునకు, బోర్డు నుండి రు 1500 గ్రాంటును యివ్వించుటకు జిల్లా విద్యాశాఖాధికారిగారు అంగీకరించిరి. (స్వ. వి.)

మచిలీపట్నం కోట ప్రత్యేకజైలుగా మార్పు

విజయవాడ, జూలై 2: ఇచ్చట అరెస్టు అయిన 160 మంది ముస్లిములను మచిలీపట్నం కోటకుమార్చిరి. వీరిలో ప్రముఖ ముస్లింలీగరు నూరుద్దీన్ కూడ ఉండిరి. జిల్లాలోని సబ్ జైళ్లన్నీ నిండిపోయినందున క్రొత్తగాఅరెస్టు చేసిన వారిని పెట్టుటకు కోటను ప్రత్యేక జైలుగా మార్పుచేసిరి. స్వ. వి.

గన్నవరం తాలూకా కాంగ్రెస్ సమావేశం

గన్నవరం, జూన్ 27: ఈ తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న వీరంకిలాకులో జరిగెను. ప్రస్తుతం ప్రభుత్వమువారు సేకరించిన ధాన్యమునకు మణుగునకు 6 అ. లు తగ్గించుచున్నారు. ఈ తగ్గింపును వెంటనే రద్దుచేయవలెను. నిజాం సంస్థానములలో రక్షణ ఏర్పాట్లు ఎక్కువ చేయవలెను. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ నల్లపాటి వెంకట్రామసరసయ్యగారిని వెంటనే విడుదలచేయవలెను. కాంగ్రెసులో మరియొక పక్షము ప్రోగ్రెసివ్ కాంగ్రెసువర్కర్సు అను పేరుతో పనిచేయుచు కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగకరముగా ప్రవర్తించుచున్నది. కాబట్టి యీ విషయమై జిల్లా రాష్ట్ర కాంగ్రెసు సంఘములు తగుచర్య తీసుకొనవలెను. అని తీర్మానించిరి.

సంగ్రహ వార్తలు

"తిరుపూరు పంచాయతీకోర్టు సభ్యులు పి. డి. ఇస్రాయిల్‌గారి అధ్యక్షతను ఈ నెల 28 న సమావేశమై శ్రీ పసుపులేటి సత్యనారాయణగారిని పంచాయతీకోర్టు అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. వీరు తాలూకా కాంగ్రెసు సభ్యులు.

తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి దాదాపు 50 వేల రూ వ్యయముతో జూలై 12 న మహాకుంభాభిషేకము జరుపనిశ్చయించి దేవాలయాధికారులు ఏర్పాట్లుచురుకుగాచేయుచున్నారు.

కొవ్వాడ ఈశ్వర గ్రంథాలయంలో పుస్తకాలయ సంఘాధ్యక్షులు డా॥ ఇంటి సీతాపతిరావుగారు యువకుల లేడి బోమ ప్రారంభోత్సవంజరిపిరి.

తాడేపల్లిగూడెం క్రైస్తవులు యీ నెల 26 న సమావేశమై మదరాసు ప్రభుత్వ మద్యనిషేధ మంత్రి డేనియల్ థామస్‌గారి మరణమునకు సంతాపము తెలియజేసిరి.

చీపురుపల్లి తాలూకా రణస్థలంగ్రామంలోని శ్రీరామలింగస్వామి దేవాలయములోనికి యీ నెల 18 న హరిజనులకు ప్రవేశమివ్వబడెను.

పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యాలయము మార్టేరు గ్రామం నుండి భీమవరం తాలూకా 'ఉండి' గ్రామమునకు మార్చబడినది.

సభలుసమావేశములు

జూలై 3, 4 తేదీలలో విజయవాడలో జరుగునని లోగడ ప్రకటింపబడిన భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రదేశ మహాసభ, కారణాంతరములచే వాయిదా వేయడమైనదని ఆహ్వాన సంఘ కార్యదర్శిగారు వ్రాసిరి.

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము జూలై 11 న చిత్తూరులో జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో జరుగును.

రేపల్లెతాలూకా రాజకీయ బాధితుల మహాసభ యీ నెల 9 న రేపల్లెలో జరుగును.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశము యీ నెల 10 న కర్నూలులో జరుగును.

భాషాప్రయుక్త రాష్ట్రసమితి: ఆంధ్రదేశ మహాసభ ఆహ్వానసంఘ సమావేశం యీ నెల 6 న విజయవాడ రామమోహన గ్రంథాలయంలో జరుగును.

గుడివాడ తాలూకా కమ్యూనిస్టు ముఖ్యుల అరెస్టు

గుడివాడ, జూలై 1: ఈ తాలూకా కమ్యూనిస్టు ముఖ్యులు కోగంటి గోపాలకృష్ణయ్య, వీరమాచనేని ప్రసాదరావు, అట్లూరి నారాయణప్రసాద్, కొల్లి మోహనదాస్, కొల్లి రామయ్య, నర్రా ఆంజనేయులు, పెండ్యాల వెంకటసుబ్బయ్య గార్లను స్థానిక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబిన్‌స్పెక్టర్లు స్పెషల్ బ్రాంచివారి సహాయంతో పట్టుకొని అరెస్టు చేసిరి. వీరందరిని స్థానిక సబ్ జైలులో వుంచిరి. స్వ. వి.

చిననంది పాడులో అగ్ని ప్రమాదం

72 ఇండ్లు పరమురామప్రీతి

దేవరపల్లి, జూన్ 29: బాపట్లతాలూకా చిననందిపాడు గ్రామంలో మొన్న మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి 72 యిండ్లు దహనమైపోయినవి. నష్టము చాల సంభవించినదని తెలియుచున్నది.

వీరేశ్వరపురంలో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, జూన్ 30: ఈ తాలూకా వీరేశ్వరపుర హరిజనపల్లెలో మొన్నఉదయం అగ్నిప్రమాదం సంభవించి చాల పూరియిండ్లు దహనమైపోయినవి. నష్టము సుమారు 10 వేల రూపాయలుండునని అంచనా వెయ్యబడినది.

కాటకూటేశ్వరం గ్రామంలో అగ్నిప్రమాదం

నిడదవోలు, జూన్ 28: ఇక్కడకు 3 మైళ్ళ దూరంలోనున్న కాటకూటేశ్వరం గ్రామంలో గత రాత్రి 11 గం అగ్నిప్రమాదం సంభవించి 32 యిండ్లు దహనమైపోయినవి. ఈప్రమాదంవలన నష్టపడినవారందరు బీదలే. స్వ. వి.

అక్కారంపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం

తిరుపతి, జూలై 2: ఇక్కడకు సమీపంలోనున్న అక్కారంపల్లి గ్రామంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి సుమారు 15 యిండ్లు దహనమైపోయినవి. నష్టము సుమారు 5 వేల రూపాయ లుండునని అంచనా వెయ్యబడినది. స్వ. వి.



ఇప్పటి తిరుపతి వైపరి కలములు వ్యాపారములో అద్భుతము.

నోరెక్స్ 16

నాన్—సెల్ఫ్—ఫిల్లింగ్

సరుకు కొదిగా మాత్రమే వచ్చియున్నందున టోకున అమ్మకము లేదు

వెంటనే కూపనును పోస్టు ద్వారా పంపండి

20, సుంకురామ చెట్టి స్ట్రీటు, (సెంట్రల్ వై. యమ్. సి. ఏ. ప్రక్కను) మదరాస్-1

అయ్యా,

నాకు......నోరెక్స్ కలములను, కలము ఒకటికి రూ. 18-14-0 చొప్పున V. P. గా పంపండి. పోస్టేజి అణా. 10

వ్రాలు ......

పేరు ......

అడ్రసు ......

ఈస్టు ఏషియాటిక్ లైన్సు

S. S. "సెరంపూర్"

విశాఖపట్టణము నుండి	12/14	జూలై	ప్రాంతంలో
కాకినాడ నుండి	14/16	జూలై	,,
మదరాసు నుండి	16/18	జూలై	,,

సరాసరి

కొలంబో, ఏడెన్, పోర్టుసెడ్, అలెగ్జాండ్రియా, జెనివా, మార్సెయిల్సు, బార్సిలోనా, టాంజీరు, ఆంట్వర్పు, రోటర్‌డాం, హాంబర్గు, కోపెన్‌హాగన్‌లకు సరకులను తీసుకొనిపోవును.

కావలసిన స్థల వివరముండ దిగువవారిని కలుసుకొనుడు.

మెసర్సు శరత్ ఛటర్జీ అండ్ కో., విశాఖపట్టణము.

,, డి. ఎస్. నారాయణ అండ్ కో., కాకినాడ.

,, ఈస్ట్ ఏసియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు.

ప్రకటన

MADURA
LAKSHMI
READYMADE GARMENTS

మా మద్రాసు సేల్సుడిపోను 17-6-48 తేది నుండి నెం. 235, గోవిందప్పనాయక్ వీధికి ("ఆర్యభవన్"కు ఎదురుగా) మార్చితిమని తెలుపుటకు సంతసించుచున్నాము. "లక్ష్మి" రెడిమేడ్ సేల్సుడిపో, 235 గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు 1. హెడ్డాఫీసు: మధుర.

బాధల నొప్పులనుండి సత్వర విముక్తి

ఆ నొప్పులను వెంటనే తరిమివేయుము. కొన్నిచుక్కలు జామా ఆయిల్ రాచి రుద్దితే యెటువంటి నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత చికిత్సను ఒకసారి చూడుడు.

జామా ఆయిల్

హోల్ సేల్ కెమిస్టులు, డ్రగ్గిస్టులు,

95, నైనియప్పనాయక వీధి, జి. టి. మదరాసు 3.

భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్కరూపాయి ఇంకా ఇతరులవి నవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలోనొరుకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.